ABN ఆంధ్రజ్యోతి

# ప్రజల భద్రతకు జనసురక్ష పథకం : ఎంపీడీవో

కర్లపాలెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనసురక్ష పథకం కుటుంబానికి ఆర్థికపరమైన భద్రతనిస్తుందని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెంలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మేనేజర్ మానస అధ్యక్షతన జనసురక్ష పథకంపై వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లీడ్‌బ్యాంక్ మేనేజర్ శివకృష్ణ మాట్లాడుతూ జన సురక్ష పథకంలో 18 నుంచి 70 సంవత్సరాల వయసు వారికి పీఎంఎస్‌బీవై అనే పథకం రూ.20కే ప్రమాద బీమా అందిస్తుందన్నారు. 18 నుండి 50 సంవత్సరాల వారికి పీఎంజేజేబీవై అనే పథకం రూ.436 కు సహజ మరణ బీమా అందిస్తుందన్నారు. మేనేజర్ కేసాని మానస మాట్లాడుతూ ఖాతాలేని ప్రతి ఒక్కరు జన్‌ధన్ ఖాతా ఏర్పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, మేనేజర్ కె.మానస, సర్పంచ్ నక్కా లలితకుమారి, ఎల్‌డీఎం శివకృష్ణ, బెనర్జి, బ్యాంక్ సిబ్బంది అనిషా, భాను, శ్రీనివాసరావు, జగదీష్, గోపి, స్రవంతి, సందీప్, ప్రసాద్, మహేంద్ర, మమత, శ్రీను పాల్గొన్నారు.